క్లుప్తంగా

కుట్టుమిషన్లు పంపిణీ

నిర్మల్‌టౌన్: మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఐకేరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో 300మంది మైనార్టీలకు మంత్రి కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ లోకేష్, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మండల సమావేశం వాయిదా

లోకేశ్వరం: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ బి.లలిత తెలిపారు. మండలంలో పది మంది ఎంపీటీసీలు ఉండగా సమావేశానికి ఎంపీపీతోపాటు గడ్చాంద ఎంపీటీసీ జీవన్, లోకేశ్వరం ఎంపీటీసీ జయసాగర్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, తదితరులు హాజరయ్యారు. అంతకుముందు స్థానిక లక్ష్మి కల్యాణ మండపంలో పోలీస్‌శాఖ నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి పలువురు ఎంపీటీసీలు హాజరై.. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు.

35 విద్యుత్ డీడీల చెల్లింపు

భైంసాటౌన్: పట్టణంలోని 35 గణేశుడి మండపాలకు విద్యుత్ సరఫరా చేసినందుకు భైంసా మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండీ జాబీర్ అహ్మద్ సొంత డబ్బులతో డీడీలు చెల్లించినట్లు ఎన్‌పీడీసీఎల్ భైంసా డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఒక్కో గణేశుడి మండపానికి రూ.1560 చొప్పున రూ.54,600 డీడీ రుసుం చెల్లించారన్నారు. ఏడోవార్డు కౌన్సిలర్ అనిత సూత్రావే, బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బాలాజీ సూత్రావే పది గణేశుడి మండపాలకు రూ.15,600 డీడీ రుసుం చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు.

రూ.లక్ష సాయం కోసం ధర్నా


కుభీర్‌లో రాస్తారోకో చేస్తున్న మైనార్టీలు

కుభీర్: ప్రభుత్వం అర్హులందరికీ రూ.లక్ష చొప్పున సాయం అందించాలని పలువురు మైనార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కుభీర్ బస్టాండ్ సమీపంలో రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ కుభీర్‌కు వచ్చిన మూడు యూనిట్లను వైస్ ఎంపీపీ మోహినొద్దీన్ తన బంధువులకు ఇచ్చుకున్నారని విమర్శించారు. సర్పంచ్ సైతం తమకు అన్యాయం చేశారని వాపోయారు. కార్యక్రమంలో అబ్దుల్ వాహెద్, జావెద్‌ఖాన్, జలాల్, వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

24 వరకు డిగ్రీలో ప్రవేశాలు

ముధోల్: మండల కేంద్రానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ద్వారా అడ్మిషన్ పొందేందుకు ఈనెల 24వరకు గడువు ఉందని ప్రిన్సిపల్ యం.సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఎక్కడా సీటు పొందని వారు అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 99083 93217 నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

'వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

ముధోల్: ఇచ్చిన మాట ప్రకారం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు ముధోల్‌లో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నందకుమార్, సాయిచంద్, బాబు, విఠల్, నరేశ్, శ్రావణ్, అజయ్, సాయిప్రసాద్, ఆదేశ్ తదితరులు ఉన్నారు.

వైద్యశిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

నిర్మల్‌చైన్‌గేట్: సంపూర్ణ సురక్ష హెచ్‌ఐవి ఎయిడ్స్ అవగాహనలో భాగంగా నిర్మల్ ఎంసీహెచ్ ఐసీటీసీ, రాంనగర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు మతిన్, ఆరోగ్య సహాయకురాలు గౌతమి, ఆశవర్కర్ సంధ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వేధిస్తే ఫిర్యాదు చేయండి

నిర్మల్‌టౌన్: ఆకతాయిలు వేధిస్తే భయపడకుండా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని షీటీం ఎస్సై సుమాంజలి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీటీం బృందం ఆధ్వర్యంలో 100కు డయల్, బాల్యవివాహాలతో కలిగే నష్టాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, టోల్ ఫ్రీ నెంబర్ 1930, షీటీం ఎమర్జెన్సీ నెంబర్ 87126 59550 గురించి వివరించారు.

గణపయ్య.. వెళ్లి రావయ్యా

- పలు చోట్ల ప్రారంభమైన వినాయకుడి నిమజ్జనం
- బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు


కుంటాల: కల్లూర్‌లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు


భైంసారూరల్: ఖథ్‌గాంలో వినాయక ప్రతిమలు నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న గ్రామస్తులు

భైంసాటౌన్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వినాయక నిమజ్జనం శోభాయమానంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట వినాయక సాగర్‌లో ప్రతిమలను నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో నిర్వాహకులు, యువత ఉల్లాసంగా గడిపారు. భైంసాలో ఎస్ఎస్ ఫ్యాక్టరీతోపాటు సుభద్రవాటిక శిశుమందిర్, గౌతమి హైస్కూల్, వేదం పాఠశాలల్లో నిమజ్జనం నిర్వహించగా పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని ఖథ్‌గాం, కామోల్, లింగా, టాక్లి, పెండ్‌పెల్లి, బాడ్‌గాం, ఎగ్గాం, హంపోలి గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో యువకులు నృత్యాలతో సందడి చేయగా భైంసారూరల్ సీఐ నైలు, ఎస్సై శ్రీకాంత్ గ్రామాల్లో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కుభీర్: మండలంలోని పార్డి(కె), జామ్‌గాం, కస్రా, వర్ని, వాయి, లింగి గ్రామాల్లో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, గ్రామాభివృద్ధి కమిటీలు, గ్రామపెద్దలు, యువజన సంఘాల సభ్యులు చర్యలు చేపట్టారు.

కుంటాల: మండలంలోని కల్లూర్, మెదన్‌పూర్, అంబుగామ గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. శోభాయాత్రలో ఎస్సై హన్మాండ్లు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. సర్పంచ్‌లు పద్మాబాయి, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని వెంకటాపూర్, తరోడా, చించాల, విఠోలి, విఠోలితండా, ఆష్టా, గన్నోరా గ్రామాల్లో నిమజ్జనోత్సవం నిర్వహించారు.

లోకేశ్వరం: మండలంలోని హవర్గ, బామ్నికే, హథ్గాం, జోహర్‌పూర్ గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకున్నారు. అంతకు ముందు వీడీసీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.


జిల్లా కేంద్రంలోని బోయవాడలో..


నిర్మల్‌లోని శాస్త్రీనగర్‌లో యువకుల సందడి


నిర్మల్‌లోని ఏఎన్‌రెడ్డి కమాన్ వద్ద..


కుభీర్: పార్డి(కె)లో విగ్రహం వద్ద యువకులు


భైంసాలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వేడుకలు


ముధోల్: వెంకటాపూర్‌లో నిమజ్జనానికి వెళ్తూ..


లోకేశ్వరం: జోహర్‌పూర్‌లో రైతుల కోలాటం


నిర్మల్‌లోని కంచరోని చెరువు వద్ద..

ఉపాధి పనులపై గ్రామసభ

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో శుక్రవారం ఉపాధిహామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. డిసెంబర్ 2021 నుంచి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి పనులు, కూలీల వివరాలను ఎస్ఆర్పీ రంజిత్, డీఆర్పీ హరీశ్ అడిగి తెలుసుకున్నారు. శనివారం జరిగే సామాజిక తనిఖీ ప్రజా వేదికలో వివరాలు వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాం రెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, ఏపీఓ సుగుణ, పంచాయతీ కార్యదర్శి వీణ పాల్గొన్నారు.

నోట్‌బుక్‌లు పంపిణీ

నిర్మల్‌టౌన్: సర్కారు బడుల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని చింతకుంటవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 35 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

భూమిపూజ

సోన్: మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించే అమ్మవారి ఆలయ నిర్మాణానికి శుక్రవారం పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, మోహినొద్దీన్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

భైంసా: బాసర మండల కేంద్రంలో శుక్రవారం 14మంది లబ్ధిదారులకు సర్పంచ్ లక్ష్మణ్‌రావు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పవన్ చంద్ర, ఆర్ఐ అభిమన్యు, ఎంపీపీ సునీతవిశ్వనాథ్ పటేల్, వైస్ ఎంపీపీ నర్సింగరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సునీతబాపురావ్ పటేల్, లాబ్ది సర్పంచ్ అమృత్ పటేల్, దోడాపూర్ సర్పంచ్ దీపక్, రమేశ్, శివాజీ ఉన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి


లోకేశ్వరంలో మాట్లాడుతున్న సీఐ వినోద్‌రెడ్డి

లోకేశ్వరం: గణేశుడి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ముధోల్ సీఐ వినోద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని లక్ష్మి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నిమజ్జనానికి ఉపయోగించే వాహనాల ధ్రువపత్రాల జిరాక్స్‌లను పోలీస్‌స్టేషన్‌లో అందించాలన్నారు. శోభాయాత్రలో అనుచితంగా ప్రవర్తించినా, డీజేలు వినియోగించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 12 గంటల్లోగా నిమజ్జనం పూర్తి చేసుకోవాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోతీరాం, ఎస్సై సాయికుమార్, వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు భుజంగ్‌రావు, ఎంపీటీసీలు జయసాగర్, జీవన్, సర్పంచ్‌లు వెంకట్‌రావు, నాయకులు మెండె శ్రీధర్, మెగులాణ ఉన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి..

సారంగపూర్: గ్రామాల్లో చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయని.. వినాయకుడి నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్మల్‌రూరల్ సీఐ బి.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జామ్ గ్రామంలో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. గొడవలు జరకుండా శాంతియుతంగా శోభాయాత్ర నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. రోజు పోలీసు సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తారని.. వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, ఉపసర్పంచ్ విలాస్, హిందూ వాహినీ మండల అధ్యక్షుడు దాసరి ప్రశాంత్, రాము తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు ఆశవర్కర్ల వినతి

పెంబి: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకుంటే ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆశవర్కర్లు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మణ్‌కు సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యవర్గ సభ్యుడు మంచికంటి లక్ష్మణ్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నెలకు రూ.18వేలు ఇవ్వడంతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశాలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ విడుదల చేయాలని కోరారు. గంగామణి, వినోద, మమత, ప్రేమలత తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి


ఫీజు దీక్షలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శీతల్కర్ అరవింద్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం 'ఫీజు దీక్ష' చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.5,177 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్, వసతి గృహాల విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి, జిల్లా కేంద్రంలో పీజీ కళాశాలను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వర, జిల్లా కమిటీ సభ్యులు రుద్ర ప్రతాప్, ఉదయ్, జిల్లా నాయకుడు రాజు పాల్గొన్నారు.

పరిశుభ్రత మనందరి బాధ్యత


వడ్యాల్‌లో విద్యార్థుల మానవహారం

లక్ష్మణచాంద: పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ఎంపీడీవో శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు విద్యార్థుల చేత మానవహారం నిర్వహించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ తీసి స్వచ్ఛతపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వడ్యాల్ సర్పంచ్ లలిత, ఎంపీఓ నసీరుద్దీన్, ఏపీవో ప్రమీల, ప్రధానోపాధ్యాయుడు అశోక్‌వర్మ, ఉపాధ్యాయుడు అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పర్యటించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పాత టైర్లు, డ్రమ్ముల్లో నిల్వనీటిని పారబోయించారు. కార్యక్రమంలో ఎంపీవో రహీం, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి వాడొద్దు

సోన్: పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడితే బ్యాక్టీరియా, ఎండుతెగులు వ్యాప్తి చెందుతుందని వ్యవసాయాధికారులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వరిపొలాలను వారు పరిశీలించి మాట్లాడారు. పొలంలోంచి నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని రైతులకు సూచించారు. ఎండుతెగులు నివారణకు అగ్రిమైసిన్ 0.4గ్రాములు లేదా ప్లాంటో మైసిన్0.2 గ్రాములు లీటరు నీటికి పొలంపై పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, ఏఈఓలు అంబాజీ, అశోక్‌కుమార్, యువరైతు మహేశ్ పాల్గొన్నారు.

టైలరింగ్ కిట్లు అందజేత

కుంటాల: మండలంలోని అందాకూర్‌లో శుక్రవారం రిలయన్స్ ఫౌండేషన్ డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ నేర్చుకున్న 14 మంది మహిళలకు టైలరింగ్ కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ దాసరి కిషన్, ఎంపీటీసీ మధుకర్, ఏపీఎం అశోక్, రిలయన్స్ కోఆర్డినేటర్ సుధాకర్, సీసీ పెంటన్న, ఎఫ్ఏ భోజన్న, నారాయణ పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మండలంలోని గన్నవరం, తరోడా, వెంకటాపూర్, చించాల, ముద్గల్, మచ్కల్, రాంటెక్ గ్రామాల్లోని మహిళలకు టైలరింగ్ సామగ్రి అందజేశారు. ఏపీఎం గురుచరణ్, సీసీలు వందేమాతరం, పోశెట్టి, సరస్వతి, దేవేందర్, గణపతి పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పరామర్శ

కడెం: మండలంలోని మాసాయిపేట్‌కు చెందిన మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌గౌడ్, సర్పంచ్ రాముగౌడ్ తండ్రి కొమురయ్య గురువారం మృతి చెందారు. శుక్రవారం బాధిత కుటుంబసభ్యులను ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, భుక్యా జాన్సన్‌నాయక్ పరామర్శించారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగంగన్న, లచ్చన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా విఘ్నేశ్వరుడికి పూజలు


అబ్దుల్లాపూర్‌లో పూజలు చేస్తున్న మహిళలు


నిర్మల్‌లోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కర్ర గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని కాలనీలు, వాణిజ్య సముదాయాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద సాయంత్రం భజనలు కొనసాగుతున్నాయి.

కడెం: మండలంలోని పెద్దూర్‌తండాలో జై సేవాలాల్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భిక్యానాయక్, లక్ష్మి, వేణుగోపాల్, సుజాత, శ్రీనివాస్, గబాల్‌నాయక్, శేఖర్, గంగన్న ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికి సన్మానించారు.

'ప్రభుత్వం స్పందించాలి'


సారంగపూర్: దీక్షలో అంగన్‌వాడీ టీచర్లు

సారంగపూర్: ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. వారు చేపట్టిన సమ్మె 12వరోజుకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం, శనివారం నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమంలో అంగన్వాడీల సంఘం మండల నాయకులు స్వరూప, పలువురు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఖానాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం స్పందించకుంటే వారితో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

తల్వేదలో 'ఏలేటి' పర్యటన

నిర్మల్‌రూరల్: మండలంలోని తల్వేద గ్రామంలో శుక్రవారం రాత్రి బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గడపగడపకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్ర భుత్వ పథకాలను ప్రజలకు కరపత్రాలతో వివరించారు. అయ్యన్నగారి భూమయ్య, రా వుల రామనాథ్, సామ రాజేశ్వర్ రెడ్డి, రాజు, అనిల్, అర్జున్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

నిర్మల్‌చైన్‌గేట్: సారంగపూర్ మండలం బీరవెల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దూసమూడి దేవేందర్‌తోపాటు పలువురు బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ మండలాధ్యక్షుడు విలాస్, ఎల్లన్న, మచ్చేందర్ రెడ్డి, నవీన్, లక్ష్మణ్, రాజు, ప్రణయ్, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఠాణా ఎదుట రాజూరా వాసుల ఆందోళన


ఠాణా గేట్ ఎదుట మాజీ ఎంపీ, గ్రామస్తులు

ఖానాపూర్: పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజూరా గ్రామంలో జరిగిన గొడవ చినికి చినికి గాలివానగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బూక్య జాన్సన్‌నాయక్ రాజూరాలో గణేశ్ మండపాలను సందర్శించేందుకు శుక్రవారం సాయంత్రం వెళ్లారు. అక్కడ ఆగి ఉన్న జాన్సన్ కారును బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీపీ గడ్డం లావణ్య భర్త రవీందర్ ఢీకొట్టాడంటూ గొడవ మొదలైంది. అక్కడే ఉన్న జాన్సన్ వర్గీయులు, రవి వర్గీయుల మధ్య తలెత్తిన గొడవను సద్దుమణిగించేందుకు ఖానాపూర్ ఎస్సై లింబాద్రి వెళ్లారు. అదుపులోకి రాకపోవడంతో అక్కడకు సీఐ మోహన్ చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. రవీందర్‌తోపాటు మరో వ్యక్తిని ఖానాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో రాజూరా గ్రామస్తులతోపాటు మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, బీజేపీ నాయకులు రాత్రి స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. పోలీస్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐ చాంబర్‌లోకి చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ కిటికీ అద్దాలు సైతం ధ్వంసమయ్యాయి. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ బీజేపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని రాథోడ్ రమేశ్ ఆరోపించారు. ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు గంటపాటు పోలీస్ స్టేషన్‌లో హంగామా చేశారు.

జెడ్పీ మీటింగ్‌కు డుమ్మా!



జిల్లా కేంద్రంలోని దివ్యగార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. పలువురు జెడ్పీటీసీలు, పలువురు ప్రజాప్రతినిధులు రాకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10:30 గంటలకు రెండో విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అల్లాడి వనజ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది హాజరవాలని కోరారు.

నేటి నిరసన దీక్షకు తరలిరావాలి

ఖానాపూర్: జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదుట శనివారం నిర్వహించే డీఎస్సీ అభ్యర్థుల నిరసన దీక్షకు జిల్లాలోని నిరుద్యోగులు తరలిరావాలని బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల చేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టనున్నట్లు నాయకులు తిరుమలేశ్ పేర్కొన్నారు.